ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 22.4
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
5
ఆదివారం 17 నవంబరు 2024









శిక్షణ పొందుతున్న యువతులు



సైనిక కళాశాల

సండే స్పెషల్
SUNDAY SPECIAL

ఆత్మవిశ్వాసం.. పోరాట పటిమ

- మహిళల కోసం ప్రత్యేక సైనిక కళాశాల
- త్రివిధ దళాలకు మహిళా సైనికులను అందిస్తున్న బీబీనగర్ కేంద్రం

రక్షణ రంగంలో చేరి, దేశ సేవ చేయాలనుకుంటున్నారా, అయితే ఈ అవకాశం మీకోసం అంటూ ప్రభుత్వం స్థాపించిన సైనిక మహిళా కళాశాల వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ పోరాట పటిమను పెంచుతోంది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని త్రివిధ దళాల్లో చేరేలా మానసికంగా, శారీరకంగా సన్నద్ధమవుతున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ సైనిక మహిళా కళాశాలలో ఉన్నత విద్యతో పాటు సైనిక శిక్షణ తీసుకుంటూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తామని, పురుషులకు ధీటుగా రాణిస్తూ రక్షణ రంగంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంటామని విద్యార్థినీలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018లో ప్రారంభమై రెండు బ్యాచ్‌లు పూర్తి చేసుకుని మూడో బ్యాచ్‌కు శిక్షణ కొనసాగుతోంది. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థినులు పలు రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-బీబీనగర్)

6

న్యూస్ బాక్స్

బీజేపీ నేతల డ్రామాలు హాస్యాస్పదం

- విప్ బీర్ల అయిలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి):మూసీ ప్రక్షాళనపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కొత్తగా డ్రామాలు చేయడం హాస్యాస్పదమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.శనివారం యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ బాధితులతో కలిసి ఒకరోజు బసచేస్తామని కిషన్‌రెడ్డి అనడాన్ని తప్పుబట్టారు. దశాబ్దల నుంచి మూసీ పరివాహక ప్రాంత ప్రజలు దోమలతో రోగాల బారిన పడి జీవిస్తున్నారన్నారు. 'మీకు దమ్ముంటే మూసీ కంపులో మూడు నెలలపాటు ఉండాలి' అని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన సంగతి మరచిపోయావా అని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి ఒకరోజు రాత్రి షో చేయడానికి మీడియా ప్రచారం కోసమే వెళ్తున్నారని, రాత్రి అక్కడ బసచేసి ఏం సాధిస్తారని ప్రశించారు. సమావేశంలో ఆయనతో పాటు తుర్కపల్లి మాజీ జడ్పీటీసీ శంకర్‌నాయక్ ఉన్నారు.

- అనంతరం అంబేడ్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని డిసెంబరు 4, 5, 6 తేదీల్లో ఢిల్లీలో చేపట్టే మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరశరాములు,కళాకారుడు ఏపూరి సోమన్న, నాయకులు గట్టగల్ల సంజీవ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, రాగల్ల నరేష్, శ్రీను పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి బాటలు



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న జయశ్రీ

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాల సందర్శన విజ్ఞానానికి బాటలు వేస్తుందని సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ అన్నారు. భువనగిరిలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆమె విద్యార్థుల వ్యాసరచన పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థులతో పాటు అందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు మాటూరి బాలేశ్వర్, బీ జ్ఞానేశ్వర్, గ్రంథాలయాల అధికారులు మధుసూదన్ రెడ్డి, సీహెచ్ రుకోధర్, టీ యాదగిరి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రూప్-3 పరీక్షలు

- 6,216 మంది అభ్యర్థులు
- 15 పరీక్షా కేంద్రాలు

భువనగిరిటౌన్ : జిల్లాలో నేటి నుంచి రెండురోజుల పాటు నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భువనగిరి పరిసరాల్లో ఏర్పాటు చేసిన 15 పరీక్షా కేంద్రాల్లో 6,216 మంది అభ్యర్థులు పరీక్షరాయనున్నారు. ఆదివారం రెండు పర్యాయాలు, సోమవారం ఉదయం మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నారు. అరగంట ముందే పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించనున్నారు.కేంద్రాల చిరునామాలు, ఇతర సమాచారం కోసం 8331997006, 8331997037 ఫోన్ నెంబర్లలో అధికారులు సంప్రదించాలి.

7

ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా మరో రెండు రైలుమార్గాలు ఏర్పాటుకానున్నాయి. ఇందులో సెమీహైస్పీడ్ కారిడార్ ఏర్పాటు దిశగా ప్రతిపాదన రూపుదిద్దుకుంటోంది. ఈ రైల్వేమార్గం హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సమాంతరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా విశాఖపట్నం నుంచి సూర్యాపేట మీదుగా నాగర్ కర్నూలు నుంచి కర్నూలు వరకు మరో రైలుమార్గం సర్వే పనులు పూర్తికావచ్చాయి. ఆయా రైలు మార్గాల ప్రతిపాదనలు కార్యరూపంలోకి వస్తే కొన్నేళ్లుగా సూర్యాపేట ప్రజల డిమాండ్ అయిన రైల్వే మార్గం కల సాకారం కానుంది. అదే సమయంలో నల్లగొండ జిల్లాలో ఇప్పుడున్న బీబీనగర్-గుంటూరు మార్గానికి తోడు మరో రెండు మార్గాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట టౌన్)



కూ..చుక్‌చుక్

- శంషాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా సెమీహైస్పీడ్ కారిడార్
- సూర్యాపేట, నల్లగొండ మీదుగా కర్నూల్‌కు...

హైదరాబాద్-విశాఖపట్నం మధ్య సెమీహైస్పీడ్ రైల్వేమార్గం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే సికింద్రాబాద్ నుంచి కాకుండా శంషాబాద్ నుంచి నేరుగా విశాఖపట్నం వరకు నాలుగు గంటల వ్యవధిలో చేరుకునేలా ఈ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదన రూపుదిద్దుకుంటోంది. ముఖ్యంగా సూర్యాపేట పట్టణం మీదుగా వెళుతూ ఆ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరేలా ఈ కారిడార్ ఉండనుంది. దీనికితోడు మరోమార్గం విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు వెళ్లే రైలుమార్గం సూర్యాపేట మీదుగా వెళ్లేలా ప్రతిపాదనలు రూపొందించారు. ముఖ్యంగా విశాఖలో మొదలై సూర్యాపేట నుంచి నల్లగొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు మీదుగా కర్నూలు చేరుకుంటుంది. దీనిలో భాగంగా ప్రిలిమినరీ ఇంజనీరింగ్, ట్రాఫిక్(పెట్) సర్వే ఇప్పటికే పూర్తిచేయడంతో పాటు ఈ నెలలో నివేదికను రైల్వే బోర్డుకు అందజేయనున్నట్లు తెలుస్తోంది.

గంటకు 220 కిలోమీటర్ల వేగంతో...

శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు విజయవాడ మీదుగా సూర్యాపేటను కలుపుకుంటూ సెమీ హైస్పీడ్ రైల్‌కారిడార్ ఎలైన్‌మెంట్ ఖరారైంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రస్తుతం రెండు మార్గాల్లో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. మొదటిది వరంగల్ నుంచి ఖమ్మం మీదుగా విజయవాడ మార్గం కాగా, మరొకటి నల్లగొండ నుంచి గుంటూరు మీదుగా విజయవాడ మార్గాలు ఉన్నాయి. ఆయా మార్గాల్లో రైలు గరిష్ఠవేగం

మిగతా 7లో

సూర్యాపేట ప్రజలకు ఎంతో మేలు

ప్రతిపాదనల్లో ఉన్న రెండు మార్గాలతో సూర్యాపేట ప్రజలకు ఎంతో మేలు జరుగనుంది. సూర్యాపేట ప్రజలు నిత్యం విజయవాడకు పనుల నిమిత్తం వెళ్తుంటారు. ఇక్కడి నుంచి నిత్యం విజయవాడకు రాకపోకల కోసం ప్రైవేట్ బస్సులు 10 వరకు నడుస్తుంటాయి. త్వరలో రైల్‌మార్గం వస్తే వీరి కష్టాలు తీరనున్నాయి. ముఖ్యంగా సూర్యాపేట ప్రజలు రైలుమార్గంలో వెళ్లేందుకు అటు 35 కిలోమీటర్ల దూరంలోని మిర్యాలగూడ, 46 కిలోమీటర్ల దూరంలోని నల్లగొండ, 62 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మంకు వెళ్లాల్సి వస్తోంది. రైల్వేలైన్ ఏర్పాటుతో ఆ కష్టాలు తీరనున్నాయి. అదేవిదంగా మహబూబ్‌నగర్ ప్రాంతానికి వెళ్లాలంటే హైదరాబాద్‌కు వెళ్లి వెళ్లాల్సి ఉంటుంది. విశాఖపట్నం నుంచి కర్నూల్ మార్గం వయా సూర్యాపేటకు మీదుగా రైల్వేమార్గంతో చుట్టూ తిరిగే వెళ్లే కష్టాలకు చెక్‌పడనుంది. రెండు మార్గాలతో సూర్యాపేట జంక్షన్‌గా మారితే ఇక్కడ మరింత అభివృద్ధి జరుగుతుందని స్థానికులు భావిస్తున్నారు.

ఉచిత పశుగ్రాసంపై కార్యాచరణ



- ఐదేళ్ల పాటు గడ్డివిత్తనాల పంపిణీకి సమాలోచన
- విత్తనాల కోసం ఎన్‌ఎల్‌ఎంకు సీడ్ కార్పొరేషన్ నివేదిక

నల్లగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశుగ్రాస విత్తనాల పంపిణీకి కార్యాచరణ రూపొందిస్తోంది. ఇటీవల రాష్ట్ర పశుసంవర్ధక, పాడి, పరిశ్రమ అభివృద్ధి శాఖల ఉన్నతాధికారులు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఉచిత పశుగ్రాస విత్తనాలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలో కేవలం పశుగ్రాస కొరత వచ్చినప్పుడు మాత్రమే అప్పటికప్పుడు విత్తనాల పంపిణీ చేపట్టినా ప్రయోజనం లేకుండాపోతుంది. దీంతో పశువులను రైతులు విక్రయించే పరిస్థితి దారితీస్తోంది. పశుగ్రాసం లేకపోవడంతో మూగజీవులు ఆకలితో అలమటించిన దాఖలాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో పశువులకు గ్రాసం కొరత ఉండకుండా చూడటంతో పాటు పాల ఉత్పత్తుల కోసం మేత సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అన్నిరకాల పశువులు కలిపి 11 లక్షలకు పైగా ఉండగా, గొర్రెలు, మేకలు 27 లక్షలకుపైగా ఉన్నట్లు సమాచారం. పశువులతో పాటు షెడ్‌లలో పెంచే గొర్రెలు, మేకలకు కూడా పశుగ్రాసం అందిస్తే పశుసంపద పెరగడంతో పాటు రైతులకు కూడా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వ్యవసాయం తరువాత పాడిపరిశ్రమే రైతులకు అండగా ఉంటుంది. పాల ఉత్పత్తులు పెరిగేందుకు పచ్చిగడ్డి అవసరం

మిగతా 7లో

నృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

- సత్యనారాయణస్వామి వ్రత పూజల్లో 855 మంది దంపతులు
- తుర్కపల్లి మండలంలో అనంత పద్మనాభస్వామి కల్యాణోత్సవం

6



కర్రతో దాడి చేసి రైతు దారుణ హత్య

- రాజాపేట మండలం రఘునాథపురంలో పాతనేరస్థుడి దురాగతం
- క్షమాభిక్షతో ఆగస్టు 15న జైలు నుంచి విడుదల

7



రిజర్వేషన్లపై స్పష్టత కోసమే అభిప్రాయ సేకరణ

నల్లగొండ టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై స్పష్టత కోసమే కులసంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి బీసీ కులసంఘాలు, ఇతర కులసంఘాలు, వ్యక్తులు, సంస్థల నుంచి స్థానికసంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై అర్జీలను, విజ్ఞాపనపత్రాలను స్వీకరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్యఉద్దేశంతో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటైందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిచేశామన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి పెద్దఎత్తున అభిప్రాయాలను రాతపూర్వకంగా అందజేశారన్నారు. త్వరలోనే ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనాభాలో బీసీల శాతం మేరకు రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువమంది విజ్ఞాపనలు అందించారన్నారు. అదేవిధంగా పని కులాలను ఏ, బీ, సీ, డీలుగా విభజిస్తే బాగుంటుందని సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు తమకు అవకాశాలు కల్పించాలని, సమగ్ర సర్వే తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు అందాయని ఆయన తెలిపారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములునాయక్ ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ వర్గాల నుంచి అర్జీలను స్వీకరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చైర్మన్ కేశవులు, పలు సంఘాల నేతలు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి బీ సైదులు, డీఆర్‌వో అమరేందర్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నజీమ్‌అలీ, యాదాద్రి , సూర్యాపేట జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు యాదయ్య, అనసూయ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ఆర్డీవో కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరి రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీసీవిద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించాలని శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయ ప్రధాన గేటును పోలీసులు మూసిఉంచడంతో విద్యార్థులు ఒక్కసారిగా గేటును నెట్టుకుని లోనికి ప్రవేశించారు. ఆర్డీవో కార్యాలయ తలుపునకు తాళం వేసి నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు వారి వద్దనుంచి తాళం చెవిని బలవంతంగా తీసుకుని, తాళాన్ని తీసివేశారు.ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. విద్యార్థి సంఘాల ప్రతినిధులు మోదీరాందేవ్, నూనావత్ అరుణ్‌నాయక్, ఎడ్ల మహాలింగంయాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీపై విడుదల చేశారు. కార్యక్రమంలో శివ, అమన్, శివమణి, బాలాజి, రాంచరణ్, చందు, మనీష, సాయికుమార్, విజయేందర్, శ్రీకర్, నవీన్ పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేష్‌చంద్ర

భువనగిరి(కలెక్టరేట్), నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ మీటింగ్‌హాల్‌లో గంజాయిపై డీసీపీ రాజేశ్‌చంద్ర, అదనపు కలెక్టర్లు గంగాధర్, వీరారెడ్డి, ఇతరఅధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నారు. గంజాయి మీద దృష్టి పెట్టి యువత, విద్యార్థులను మత్తు మదార్థాలకు బానిస కాకుండా కాపాడాలన్నారు. గంజాయి విక్రయ కేంద్రాల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా అంతటా నిఘా పెట్టి కొనేవాళ్లు, విక్రయించేవాళ్లను గుర్తిస్తే సులువుగా నియంత్రణ చేయవచ్చని సూచించారు. జిల్లా సరిహద్దుల్లోని అన్ని చెక్‌పోస్టులలో నిఘా మరింత పెంచాలన్నారు. డీసీపీ రాజేశ్‌చంద్ర మాట్లాడుతూ జిల్లా అంతటా గట్టి నిఘా ఉంచామన్నారు. సమావేశంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, డీపీవో సునంద, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు

చౌటుప్పల్ టౌన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ పట్టణంలో శనివారం సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి కంఠమహేశ్వర స్వామి దేవాలయం వరకు బోనాలతో మహిళలు భారీగా ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బొడిగే అరుణ బాలకృష్ణ, సందగల్ల విజయ, పీ శ్రీధర్ బాబు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఊడుగు మల్లేశం, కాంగ్రెస్ పట్టణ ఇన్‌చార్జి మొగుదాల రమేష్అధ్యక్షుడు సుర్వి నర్సింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ఊడుగు రమేష్, చెవగోని వెంకటేశం, బత్తుల వెంకటేశం పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో బోనాలతో భారీగా తరలివస్తున్న మహిళలు

సంస్థాన్‌నారాయణపురం: మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. గౌడసంఘం, గీతా పనివారల సంఘం, కంఠమహేశ్వర దేవాలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, గౌడసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం.. పోరాట పటిమ

● త్రివిధ దళాల్లో చేరేలా మహిళలకు సైనిక శిక్షణ ● బీబీనగర్‌లో ఆరేళ్ల క్రితం ఉమెన్స్ డిఫెన్స్ కళాశాల ఏర్పాటు ● డిగ్రీ కోర్సులతో పాటు ఆర్మీ, వాయు, నేవీ విభాగాల్లో కఠోర శిక్షణ

మారుతున్న కాలానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నాయి. దేశ రక్షణ రంగంలో కూడా మహిళలకు సముచిత స్థానం కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సైనికులను తయారు చేయడానికి ఉమెన్స్ డిఫెన్స్ కళాశాలను స్థాపించింది. నిర్వహణ బాధ్యతను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థకు అప్పగించింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ శివారులో సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలను 2018లో ప్రారంభించారు. దేశ రక్షణలో కీలక భూమిక పోషిస్తున్న త్రివిధ దళాలకు అవసరమైన మహిళా సైనికులను తయారు చేస్తూనే ఏక కాలంలో ఉన్నత విద్యనందిస్తోంది. దేశంలోనే సైనిక శిక్షణలో మొట్టమొదటిగా బీబీనగర్‌లో ఏర్పాటైన ఈ కళాశాల తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తోంది. త్రివిధ దళాల్లో చేరాలనుకునే మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ పోరాట పటిమను నింపుతోంది. ● బీబీనగర్, (ఆంధ్రజ్యోతి).



బీబీనగర్‌లోని ఆర్మీ సైనిక శిక్షణ మహిళా కళాశాల భవన సముదాయాలు

డిగ్రీ కోర్సులతో పాటు దేశ రక్షణకు అవసరమైన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాకు అవసరమైన సైనికులను అందించేందుకు ఏకకాలంలో శిక్షణ అందిస్తున్నారు. దేశ రక్షణ రంగంలో పురుషులతో పాటు మహిళలకు కూడా అవకాశాలు పెరిగాయి. దీంతో ఆర్మీ, నేవీ ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మాత్రమే పరిమితమవుతున్నారు. సరైన శిక్షణ, అవగాహన లేక అర్హులు ప్రతిష్టాత్మకమైన భారత సైన్యంలో అవకాశాలు అందుకోలేకపోతున్నారు. ఇదే విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నేపథ్యం కలిగిన పేద వర్గాలకు చెందిన బాలికలకు అవకాశాలు కల్పించాలని సంకల్పించి, నిర్వహణ పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుంది.



సైనిక శిక్షణలో విద్యార్థినులు

మొట్టమొదటి సైనిక మహిళా కళాశాల

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి కూత వేటు దూరంలో పోచంపల్లి వెళ్లే మార్గంలో లక్ష్మీదేవి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొల్పారు. అంతకుముందు భువనగిరి జిల్లా కేంద్రంగా కొనసాగిన సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలను మిలటరీ కళాశాలగా రాష్ట్ర ప్రభుత్వం మార్చేసింది. అక్కడ సరైన సదుపాయాలు లేక బీబీనగర్ శివారులో అప్పటికే మూత పడిన మేధా ఇంజనీరింగ్ కళాశాల భవన సముదాయాల్లో కళాశాల ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌లు కోర్సులు పూర్తి చేసుకోగా ప్రస్తుతం 3వ బ్యాచ్‌లో 338మంది డిగ్రీ కోర్సులతో పాటు సైనిక శిక్షణ పొందుతున్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దేశ సైనిక విభాగాల్లోని వివిధ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చాలా సులభతరమవుతాయి.

ఆర్మీ తరహా ఎంపిక

మహిళా మిలటరీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సైనిక నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాల ప్రకారమే ఎంపిక నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎత్తు, బరువు కంటి చూపు, శారీరక పరీక్షలతో పాటు 50 మార్కుల కటాఫ్ రాత పరీక్ష నిర్వహిస్తారు. ఉత్తీర్ణత సాధించిన వారందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం తెలంగాణలో 29 సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలు ఉండగా ఇందులో ఆసక్తి గల విద్యార్థినులను గుర్తించి రాత పరీక్షలు ఇతర ఆర్మీ తరహా విధానాలతో ఎంపిక చేస్తారు. గత, ప్రస్తుత బ్యాచ్‌లలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు.

డిగ్రీ కోర్సులతో పాటు ఆర్మీ శిక్షణ



కఠోర శిక్షణలో విద్యార్థినులు

మహిళలకు అరుదైన అవకాశం



దేశానికి సేవ చేయాలనే తపన ఉన్న మహిళలకు ఈ కళాశాల అరుదైన అవకాశం కల్పిస్తోంది. ఓ వైపు డిగ్రీ విద్య అందిస్తూ మరోవైపు నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, పోలీస్ విభాగాల్లో తరగతులు, ఏకకాలంలో సైనిక శిక్షణ అందిస్తాం. దేశంలోనే మొట్టమొదటి ఆర్మీ ఉమెన్స్ కళాశాల ఇది. యాదాద్రి జిల్లాలో నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. ఆర్మీలో చేరి సేవ చేయాలనుకునే బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

● డాక్టర్ నిరూప , ప్రిన్సిపాల్, ఆర్మీ మహిళా కళాశాల

సైనిక శిక్షణ కోసమే కళాశాలలో చేరా



అన్ని కళాశాలల కంటే ఇక్కడి కళాశాల ప్రత్యేకమైనది. డిగ్రీతో పాటు సైనిక శిక్షణ ఇస్తారు అని తెలిసి ఆదిలాబాద్ నుంచి సీటు సంపాదించా. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ శిక్షణ కూడా ఇస్తున్నారు. దేశానికి సేవ చేసే అవకాశం వస్తే ఆర్మీలో ఏ విభాగంలోనైనా చేరతా. తగిన శారీరక శిక్షణ తీసుకుంటా.

● రాజేశ్వరి, ఆదిలాబాద్ జిల్లా.

శారీరక శిక్షణ దోహదం



ఆర్మీ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. ఇక్కడ అందించే శారీక శిక్షణ అన్ని రకాలుగా దోహదపడుతోంది. డిగ్రీ కోర్సులతో పాటు డిఫెన్స్ శిక్షణ ఉంటుంది. మిలటరీలో ఆఫీసర్ స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయాలని ఉంది. ఆకాంక్ష నెరవేర్చుకునేందుకు శిక్షణ తీసుకుం టున్నా.

● రజిత, సంగారెడ్డి

ఎయిర్‌ఫోర్స్‌లో చేరతా



ఆకాశంలో ఎగిరే విమానాలను చూసి నేను ఎయిర్‌ఫోర్స్‌లో చేరి విమానాన్ని నడపాలని చిన్నప్పటి నుంచి కోరిక ఉంది. అందుకే పోటీ పరీక్ష రాసి కళాశాలలో సీటు సంపాదించా. ఎయిర్‌ఫోర్స్ ఏ విభాగంలోనైనా చేరి నా కల నెరవేర్చుకుని దేశానికి సేవ చేస్తూ తల్లిదండ్రుల పేరు నిలబెడతా.

● దీక్షిత, రంగారెడ్డి జిల్లా.

మిలటరీ కళాశాల ఏర్పాటు అదృష్టం



రాష్ట్రంలో మిలటరీ మహిళా కళాశాల ఏర్పాటు కావడం అదృష్టంగా భావిస్తున్నా. డిఫెన్స్‌లో చేరాలని ఉన్నప్పటికీ మార్గం తెలిసేది కాదు. తెలంగాణలోని మహిళలకు ప్రత్యేకంగా ఆర్మీ కళాశాల ఏర్పాటు కావడంతో నాలాంటి గ్రామీణ మహిళలకు ఎంతగానో ఉపయోగం పడుతుంది.

● స్వర్ణలత, పెద్దపల్లి జిల్లా.

బీబీనగర్ సైనిక మహిళా కళాశాలలో చేరే విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు బీజెడ్‌సీ, బీఎస్సీ, ఎంజెడ్సీ, ఎంఎస్‌సీ, ఎంకామ్, బీకాం కంప్యూటర్, బీఏ కోర్సులతో పాటు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మేజర్ స్థాయి మహిళా అధికారి మిలటరీ తరగతులు నిర్వహిస్తున్నారు. నేవీ, ఎయిర్‌ఫోర్స్, పారా మిలటరీ, పోలీస్ విభాగాలకు సంబంధించిన శిక్షణ అందిస్తున్నారు. నిర్ధేశించిన మెనూ ప్రకారం పాలు, పండ్లు, పౌష్ఠికాహారం ఇస్తారు.

వాయుసేనలో ఫ్లయింగ్ ఆఫీసర్‌గా చాముండేశ్వరి



ఆర్మీ మహిళా కళాశాలలోని మొదటి బ్యాచ్‌కు చెందిన బీఎస్సీ విద్యార్థిని చాముండేశ్వరి వాయుసేనలో ఫ్లయింగ్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన చాముండేశ్వరి ఇక్కడి డిఫెన్స్ కళాశాలలో చదువుతున్న సమయంలో ఓసారి దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో పరేడ్‌కు వెళ్లింది. ఆకాశంలో ఎగురుతున్న యుద్ధ విమానాలు చూసి వాయుసేనలో చేరాలని అప్పుడే నిర్ణయించుకుంది. ఎయిర్‌ఫోర్స్ కామన్ ఎంట్రెన్స్‌కు లక్ష మంది హాజరుకాగా కాగా మైసూరు సర్వీస్ సెలక్షన్ కోడ్ నిర్వహించిన 16రకాల పరీక్షల్లో 220మంది పోటీపడగా అందులో చివరకు ఎంపికైన ఆరుగురిలో చాముండేశ్వరి ఒకరు. వీరిలో అన్ని పరీక్షల్లో అర్హత సాధించి ఫ్లయింగ్ ఆఫీసర్‌గా ఎంపికైంది. అన్ని వైద్య పరీక్షలు పూర్తి చేసుకుని ప్రస్తుతం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. అనంతరం ఫ్లయింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకోనుంది.



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థినులు

క్రీడల్లో రాణిస్తూ.. విద్యార్థినుల సత్తా..



కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న గుగులోతు మమత గత నెలలో చైనా తైవాన్ కేంద్రంగా నిర్వహించిన ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్ పోటీలకు కళాశాల తరఫున ఎంపికైంది. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అందరి అభినందనలు చూరగొన్నది.



కళాశాలకు చెందిన దేవుళ్ల హర్షిత పారాటాపర్‌గా ఘనత సాధించి అందరి మన్ననలు చూరగొన్నారు. ఆగ్రాలోని ఆర్మీ ఎయిర్‌బేస్ ట్రైనింగ్ స్టేషన్‌లో నిర్వహించిన పారాబేసింగ్ కోర్సు, పారా షూట్, జంపింగ్‌లను విజయవంతంగా పూర్తి చేసి 20మందిలో టాపర్‌గా నిలిచింది. ప్రముఖుల నంచి ప్రశంసలు అందుకుంది.

దేవరకొండ నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సులు

దేవరకొండ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డిపో నుంచి కేరళలోని శబరిమల ఆలయానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్‌బాబు తెలిపారు. శనివారం దేవరకొండ అయ్యప్ప ఆలయంలో గురుస్వాములతో కలిసి బస్సులకు సంబంధించి వివరాల తెలిపే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. శబరిమల బస్సులు బుక్ చేసుకున్నవారికి కిలోమీటర్‌కు గతంలో రూ. 65 ఉండగా ఈ ఏడాది రూ.59 తగ్గించినట్లు తెలిపారు.

మాలధారులు బస్సు బుక్ చేసుకుంటే రాయితీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, గురుస్వామి చంద్రమౌళి, నాగేశ్వర్‌రావు స్వాములు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చిట్యాల హైవేపై ట్రాఫిక్ మళ్లింపునకు ట్రయల్‌రన్



చిట్యాల పట్టణంలో సర్వీసు రోడ్డుపై వెళ్తున్న వాహనాలు

చిట్యాల, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు శనివారం చిట్యాలలో జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్డులోకి ట్రాఫిక్‌ను మళ్లించి ట్రయల్ రన్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే మార్గాన్ని సుమారు 4 గంటల పాటు మూసివేసి సర్వీస్‌రోడ్డు గుం డా వాహనాలను పంపించారు. కాగా సర్వీస్ రోడ్డు వెంట వాహనాలను వెళ్లడంతో దుమ్ము, ధూళి రావడంతో దుకాణదారులు ఇబ్బందులు పడ్డారు.

నల్లగొండపై మరిన్ని పరిశోధనలు రావాల్సి ఉంది



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు

నల్లగొండ కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండపై మరిన్ని పరిశోధనలు రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రూపొందించిన 'నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం' గ్రంథాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల ఆడిటోరియంలో శనివారం గ్రంథావిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలో స్వరూపాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన 'నల్లగొండ జిల్లా సమగ స్వరూపం పుస్తకం' సమగ్రంగా ఉందన్నారు. సారస్వత పరిషత్తు ప్రచురిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరంలో ఇది 20వ జిల్లా అని అన్నారు.

అనంతరం చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సాగి కమలాకర్ శర్మ, సమాచార ప్రజా సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లా సమగ్ర స్వరూపాన్ని సారస్వత పరిషత్తు అందిం చను న్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల తెలుగుశాఖ అధ్యక్షుడు వెల్దండి శ్రీధర్, సాహితీవేత్తలు శ్రీరంగాచార్య, డాక్టర్ తుండు కృష్ణ కౌండిన్య, పున్నఅంజయ్య, సాగర్లసత్తయ్య, సుజాత, శేఖర్, మనోహరి విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థుల సత్తా



క్రీడాకారులను అభినందిస్తున్న ఇండియా మాజీ కోచ్ భాస్కర్‌బాబు

మిర్యాలగూడ టౌన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పట్టణ క్రీడాకారులు సత్తాచాటినట్లు నల్లగొండ జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆర్-3 అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పోటీలు నిర్వహించారు. అండర్-13 బాలుర సింగిల్స్ విభాగంలో టీ.అక్షిత్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు. అండర్-11 డబుల్స్ విభాగంలో గోపిశెట్టి దీపక్‌నాయుడు, ఆకుల రాంచరణ్ విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. మూడ్రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారుల పాల్గొన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాతీయ మాజీ కోచ్ భాస్కర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ప్రశాంత్, పీ.నవీన్, ఎంబీఏ సభ్యులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ: వ్యక్తి మృతి



వలిపాష (ఫైల్)

అర్వపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): బంధువును పరామర్శించడానికి బైక్‌పై వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. 10నిమిషాల్లో గమ్యం చేరుతారనగా జరిగిన ఈ ప్రమాదం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన సూర్యా పేట జిల్లా అర్వపల్లి మండలం పర్సాయిపల్లి గ్రామ శివారులో శుక్రవారం రెండు బైకులు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందగా, ఓ మహిళకు గాయాల య్యాయి. అర్వపల్లి ఎస్‌ఐ బాల కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మహమ్మద్ వలిపాష(35) గ్రామంలో టెంట్ హౌజ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. బంధువుల మృతి చెందినందున అత్తగారి ఊరైన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపాడు బయలుదేరాను. భార్యాబిడ్డలను ముందుగా బస్ ఎక్కించి బైక్‌పై వలిపాష వస్తున్నాడు. పర్సాయపల్లి గ్రామానికి రెందిన సైదులు తన భార్యతో బైక్‌పై వెళుతూ రోడ్డును క్రాస్ చేస్తున్నాడు. మార్గమధ్యలో అర్వపల్లి మండలంలోని పర్సాయిపల్లి గ్రామ స్టేజీ సమీపంలో జాతీయ రహదారి 365పై మహమ్మద్‌వలీ పాష, సైదులు బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన మహమ్మద్‌వలీ పాషను 108అంబులెన్సులో పోలీ సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకొసం హైదరాబాద్ కిమ్స్‌కు తరలించగా. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.సైదులు భార్య కాలుకు తీవ్రగాయాలయ్యాయి. మహమ్మద్ వలీపాషా భార్య హమిదాబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వరి పొలం దగ్ధం

ఆత్మకూర్(ఎస్), నవంబరు 16(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్)మండలం నెమ్మికల్ గ్రామంలో ఎకరం వరి పొలం దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన రైతు వీరబోయిన యల్లయ్య పొలంలో విద్యుత్ తీగలు శనివారం నేలకు తాకి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. చేతికి అందివచ్చిన సుమారు ఎకరం వరి పొలం దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో రూ.60వేల పంట నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఏఈవో శివ, పరిశీలించారు.


20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

తుంగతుర్తి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా తుగంతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం పచ్చర్లబోర్డు తండాకు చెందిన బాలోతు భాను, యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండాకు చెందిన దేరావత్ భరత్ మండలంలోని వివిధ గ్రామాల్లో తక్కువ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కోళ్ల ఫారాల యజమానులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రిటైర్డు కానిస్టేబుల్‌పై కుక్క దాడి

హుజూర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని పసీతారాంనగర్ కాలనీలో శనివారం ఉదయం నడుచుకుంటూ వెళుతున్న రిటైర్డు ఫైర్ కానిస్టేబుల్ గుండ్ల శాంతయ్యపై రెండు కుక్కలు దాడి చేశాయి. ఇందిర సెంటరు నుంచి మార్కెట్ యార్డు వైపు వెళుతున్న శాంతయ్యపై రెండు వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శాంతయ్యను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.


నృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు



యాదగిరిగుట్టలో నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషే కించి తులసీ దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవారిని ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి, విష్వక్సేనుడి తొలి పూజలతో నిత్య తిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు కొనసాగాయి. శివాలయంలో నిత్యపూజలు నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.48,61,130 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. కాగా, కార్తీక మాసం సందర్భంగా కొండకింద మండపంలో 855 సత్యదేవుని వ్రతాలు ఆచరించగా కొండపైన, కింద మహిళా భక్తులు దీపారాధనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

వైభవంగా అనంతపద్మనాభ స్వామి కల్యాణోత్సవం



తుర్కపల్లి: అంజన్నగట్టుపై తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

తుర్కపలి: మండలంలోని తిర్మలాపూర్, వీరారెడ్డిపల్లి, సిద్ధిపేట జిల్లా పరిధి జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అంజన్న గట్టుపై ఉన్న శివకేశవస్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరులు భూదేవి, శ్రీదేవి సహిత అనంత పద్మనాభస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. కల్యాణమూర్తులను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి, పచ్చని తోరణాలతో ఏర్పాటు చేసిన కల్యాణమండపంపై ప్రతిష్ఠించి వేదమంత్రోచ్చరణలతో బ్రాహ్మణోత్తములు కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కాగా ప్రతీ ఏటా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం ఆలయ సన్నిధిలో హోమాలు నిర్వహించిన అనంతరం ఒకే వేదికపై ఏక కాలంలోనే పార్వతిపరమేశ్వర్లు, శ్రీదేవి, భూదేవి సహిత అనంతపద్మనాభస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. మండల పరిసర గ్రామాల ప్రజలతో పాటు సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ పీర్లపల్లి గ్రామాల నుంచి భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కల్యాణోత్సవానికి ముందు ఉదయం ఆలయంలో సుదర్శన, గణపతి, రుద్రహోమాలు, గోమాత పూజ నిర్వహించారు. సాయంత్రం కల్యాణమూర్తులకు పల్లకి సేవ నిర్వహించి సహస్ర దీపాలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్, కానగంటి రవి సహకారంతో అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో అభయాంజనేయస్వామి ఆలయ ట్రస్టు సభ్యులు వీరంతల గోవిందాచారి, పి.వెంకట్‌రెడ్డి, తునికి రవీందర్ రెడ్డి, వీరారెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేష్, గోపీమనోహర్‌రెడ్డి, కానుగంటి వెంకటేష్‌గౌడ్, వెలిదె కనకరాజు ఉన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. అంజన్న గట్టుపై కల్యాణోత్సవంలో బీర్ల అయిలయ్యఅనీత దంపతులు పాలొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఆయన వెంట ఆలేరు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ధానావతు శంకర్‌నాయక్, నాగాయపల్లి శివరాములు, పట్టు నాయక్, వంగ రాజిరెడ్డి ఉన్నారు.

నేటినుంచి గ్రూప్-3 పరీక్షలు

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు ● పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

నల్లగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, నల్లగొండ పట్టణంలో 60 పరీక్ష కేంద్రాలు, మిర్యాలగూడలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆది, సోమవారం రెండు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం 28,353మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. 17వ తేదీన ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు పేపర్ -1 పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30గంటల వరకు పేపర్ -2 పరీక్షను నిర్వహిస్తారు. ఇక 18వ తేదీన ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు మాత్రమే ఒక పరీక్షను నిర్వహించనున్నారు. గ్రూపు -3 పరీక్ష రాసే అభ్యర్థులు 8.30 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చిన తరువాత వారి నుంచి బయోమెట్రిక్ తీసుకుంటారు. గ్రూపు -3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు వారి హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకరావాలి అంటే ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, ఇతర ఫొటో కలిగిన గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దానిని తప్పనిసరిగా తీసుకరావాల్సి ఉంటుంది. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్లగొండ, మిర్యాలగూడ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్షల సమయంలో జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలని పోలీసులు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రథమ చికిత్స కోసం ఏర్పాటు చేస్తుండగా మునిసిపల్ శాఖ తాగునీటిని ఏర్పాటు చేయనుంది. ఆర్టీసీ అధికారులు బస్సులను నడపటంతో పాటు పరీక్షల సమయంలో విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌కు ఆటంకం లేకుండా చూసేలా ఏర్పాటు చేశారు. అదేవిధంగా పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.


నల్లగొండ జిల్లాకేంద్రంలో నెంబర్లు వేస్తున్న సిబ్బంది

సూర్యాపేట జిల్లాలో 50 పరీక్షా కేంద్రాలు

సూర్యాపేట(కలెక్టరేట్), సూర్యాపేటక్రైం, (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ఈ నెల 17, 18వ తేదీల్లో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరగబోయే గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గ్రూప్-3 ఏర్పాట్లపై విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సూర్యాపేటలో 30, కోదాడలో 20పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు జిల్లాలో మొత్తం 16,5,43మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల విధులు నిర్వహించే అధికారులు ఉదయం 7గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 19 ఫ్లయింగ్‌స్క్వాడ్, 10 మంది జాయింట్ రూట్ ఆఫీసర్స్, 54మంది డిపార్టుమెంట్ ఆఫీసర్స్, 208 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు పరీక్షాకేంద్రానికి ఉదయం 8.30గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు చేరుకోవాలని సూచించారు. ఒరిజినల్ ఐడీకార్డులతో పరీక్షా కేంద్రాలకు రావాలన్నారు. ఈనెల 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్ష, సాయంత్రం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ అండ్ సొసైటీ పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎకనమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని లేని ఎడల పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోరని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబోరని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్‌నెట్ కేంద్రాలను విధిగా మూసీ వేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఎస్‌బీఐ వీరరాఘవులు పాల్గొన్నారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో 15కేంద్రాలు

భువనగిరి టౌన్(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణం, పరిసరాలలో ఏర్పాటు చేసిన 15 పరీక్షా కేంద్రాల్లో 6,216 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్ష రాయనున్నారు. ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై ఫొటో సరిగ్గా ముద్రించకుంటే గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యా సంస్థ ప్రిన్సిపాల్ అటెస్టెడ్‌తో మూడు పాస్‌పోర్ట్‌సైజు ఫొటోలను, వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందించాల్సి ఉంటుంది. పరీక్ష రాసే అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ప్రభుత్వం జారీ చేసిన ఆధార్, పాన్ కార్డు సహా ఏదేనీ ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును తీసు కెళ్లాల్సి ఉంటుంది. పరీక్షా కేంద్రంలో ప్రతి అరగంటకోసారి సిబ్బంది బెల్‌ను మోగిస్తారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ కె. హనుమంతరావు, డీసీపీ ఎం రాజేష్‌చంద్ర తదితర అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు జరిగినంత సేపు 144 సెక్షన్ అమలులో ఉండనుంది. అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లను, నెట్ పాయింట్లను విధిగా మూసి వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అను మానాల నివృత్తికి, పరీక్షా కేంద్రాల చిరునామాలు, మరింత సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు 8331997006, 8331997037కు ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఏర్పాట్లు ఇలా..

జిల్లాలో గ్రూప్-3 పరీక్ష కోసం 15కేంద్రాలు ఏర్పాటు చేయగా 6,216 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వీరిలో పురుషులు 3,240 మంది, మహిళలు 2,803 మంది ఉన్నారు. 15 మంది సీఎస్‌లు, 15 మంది డీవోలు, 46 మంది బయోమెట్రిక్ అధికారులు, 15మంది పరిశీలకులు 65మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 253 మంది ఇన్విజిలెటర్లు, 5 ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అభ్యర్థుల బయోమెట్రిక్‌ను సేకరిస్తారు. హాల్‌టికెట్, గుర్తింపుకార్డులను పరిశీలిస్తారు. ఇందు కోసం ప్రత్యేక బృందాలను నియమించారు.

పరీక్షా కేంద్రాలు, అభ్యర్థులు

దివ్యబాల హైస్కూల్- 528, శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల- 720, వెన్నెల కళాశాల - 480, జాగృతి డిగ్రీ కళాశాల-312, భువనగిరి బిఈడీ కళాశాల- 480, మదర్ థెరిస్సా హైస్కూల్- 480, ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల- 408, యూనిటీ ఫార్మసీ కళాశాల- 360, విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాల- 216, కృషి ఐటీఐ- 2016, శ్రీ సాయికృప డిగ్రీ కళాశాల- 240, వాత్సల్యా ఫార్మసీ కళాశాల- 408, శ్రీ వాగ్దేవీ జూనియర్ కళా శాల- 2016, వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల- 384, వాత్సల్యా ఇంజనీరింగ్ కళాశాల- 768.


యాదాద్రిభువనగిరిలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతురావు

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.122	190	220
సూర్యాపేట	రూ.130	190	210
నల్లగొండ	రూ.130	290	220

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	585.30
టీఎంసీలు	298.3005
ఎడమకాల్వకు నీటి విడుదల	5,582
కుడికాల్వకు	10,200
విద్యుత్ కేంద్రం ద్వారా	21071
ఎస్ఎల్‌బీసీ ద్వారా	24,00 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	31,315 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	39,315 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	మూసివేత

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	41.98 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	0
అవుట్‌ఫ్లో	2వేల క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	644.40 అడుగులు
టీఎంసీలు	4.36
ఎన్ని గేట్ల ద్వారా	1 గేటు
ఇన్‌ఫ్లో	662.26 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	376.55 క్యూసెక్కులు

ఉచిత పశుగ్రాసంపై కార్యాచరణ

(5వ పేజీ తరువాయి)

ఉన్నందున ఉచిత పశుగ్రాస కార్యక్రమంపై కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ప్రతియేటా ముఖ్యంగా వేసవిలో పశుగ్రాసం లభించక రైతులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి అధిక ధరలకు గడ్డిని కొనుగోలు చేసి తెస్తున్నారు. ఎండు గడ్డి కంటే పచ్చిగడ్డి వల్ల పశువులకు ప్రయోజనం చేకూరుతుండగా పాడి పశువుల వల్ల పాల ఉత్పత్తులు గణనీయంగా పెరిగి రైతుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడనున్నందున ఉచిత పశుగ్రాసం కోసం కార్యాచరణ సిద్ధమవుతోంది.

ఎన్ఎల్ఎంకు నివేదికలు

కేంద్రంలోని నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(ఎన్ఎల్ఎం)కు ఇప్పటికే రాష్ట్ర స్థాయి అధికారులు నివేదికలు అందజేశారు. ఎన్ఎల్ఎంను 2014-15లో ప్రారంభించారు. పశువుల సంపదల పెరుగుదల, గుణాత్మక మార్పులు, ఇతర పశువుల పెంపు లక్ష్యంగా పని చేస్తున్న ఎన్ఎల్ఎంతో రాష్ట్రంలోని సీడ్ కార్పొరేషన్ ఒప్పందాలు చేసుకొంది. పశుగ్రాస విత్తనాల లభ్యత ఎలా ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏ మేర పంపిణీ చేయాలి. ఐదేళ్ల పాటు నిరంతరం అంటే ప్రతి ఏడాదిలోని 12నెలల పాటు రైతులు ఎప్పుడు అడిగినా విత్తనాలు అందించాలని ఒప్పందాల్లో పొందుపరిచారు. డిమాండ్ మేరకు పశుగ్రాస విత్తనాల ప్రాసెసింగ్ కోసం యూనిట్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. పశు సంపద పెంపుకోసం సాంకేతికంగా కూడా చర్యలు చేపట్టనున్నారు.

పశుసంవర్ధక పథకం అమలు కోసం..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పశుసంపద, పాల ఉత్పత్తి పెంపునకు జాతీయ పశు సంవర్ధక పథకం అమలు కోసం రాష్ట్రస్థాయి అధికారులు నిర్వహించిన సమావేశంలో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఓవైపు పశుగ్రాసం ఉచిత విత్తనాల పంపిణీతో పాటు కొత్తగా గొర్రెలు, మేకల యూనిట్లు, పౌల్ట్రీకి రుణాలు ఇవ్వాలని ప్రణాళికలు సిద్ధంచేశారు. బ్యాంకర్లతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆయా పథకాలకు సబ్సిడీ అందించడం, లబ్ధిదారులకు అవగాహన కల్పించే విషయంపై చర్చించారు. ఇక ఈ పథకాలన్నీ అమలుకోసం తీసుకోవాల్సిన చర్యలను, సిబ్బంది కొరతలను అధిగమించడం వంటి వాటిపై దృష్టి సారించారు. ముఖ్యంగా వరి కోత మిషన్లతోనే అధికంగా వరికోతలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చాలా వరకు గడ్డి నష్టం వాటిల్లుతోంది. ఎండుగడ్డి కొరత పదేపదే వస్తుండటంతో ఆ సమస్యను అధిగమించడానికి రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు సీడ్ కార్పొరేషన్‌తో కలిసి ఎన్ఎల్ఎంకు పంపించిన నివేదికలకు ఆమోదం లభిస్తే ఈ పశుసంవర్ధక పథకం మరింత పటిష్ఠంగా అమలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక రైతులు కూడా వరి, మెట్టపంటలతో పాటు పశుగ్రాసం కోసం ప్రత్యేకంగా కొంత భూమిని కేటాయించుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేకంగా భూమిలో పశుగ్రాసం పెంచడంతో పాటు పొలాల గట్లపై పశుగ్రాసం పెంచితే పచ్చిమేత కష్టాలను అధిగమించవచ్చని భావిస్తున్నారు.

కర్రతో దాడిచేసి రైతు దారుణ హత్య

● వ్యవసాయ బావి నుంచి వెళుతుండగా పాత నేరస్తుడి ఘాతుకం ● యాదాద్రిభువనగిరి జిల్లాలో ఘటన

రాజాపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న రైతుపై పాత నేరస్తుడు కర్రలతో దాడి చేసి హత్య చేశాడు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపూర్‌లో ఈ సంఘటన జరిగింది. గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపూర్ గ్రామానికి చెందిన మజ్జిక యాదగిరి(57) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉదయం 9.30గంటలకు సైకిల్‌పై వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన పాత నేరస్తుడు వండ్లకొండ నాగరాజు యాదగిరిపై కర్రతో విచక్షణారహితంగా తలపై బాదడంతో తీవ్రగాయాలతో యాదగిరి అక్కడికక్కడే మృతిచెందాడు. పారిపోతున్న నాగరాజును పరిసర ప్రాంతాల్లో గమనించి వెంబడించడంతో గ్రామస్థులు పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. సంఘటనా స్థలాన్ని యాదగిరిగుట్ట ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ రమేశ్ పరిశీలించారు. పోలీసులు, క్లూస్ టీం హత్యకు సంబంధించిన వివరాలు సేకరించారు. యాదగిరి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు సీఐ రమేశ్ ఆధ్వర్యంలో రాజాపేట ఎస్ఐ ఉపేందర్‌యాదవ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యాదగిరికి భార్య ఐదుగురు కూతుళ్లు ఉన్నారు.

మృతదేహం వద్ద గ్రామస్థుల నిరసన

సంఘటనా స్థలం వద్దకు గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే యాదగిరి హత్య జరిగిందని ఆరోపిస్తూ మృతదేహం వద్ద ఐదు గంటల పాటు ఆందోళన చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా అడ్డుకున్నారు. మూడు రోజుల క్రితం పాత నేరస్తుడైన నాగరాజు అదే గ్రామానికి చెందిన పల్లె నర్సింహులు, మరో ఇద్దరు వ్యక్తులపై దాడి చేసే ప్రయత్నం చేశాడని, వారు ఇతని బారి నుంచి తప్పించుకున్నారని గ్రామస్థులు తెలిపారు. నాగరాజు తల్లి బాలలక్ష్మితో పాటు 30 గ్రామస్థులు మూడు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వారి నిర్లక్ష్యంతోనే యాదగిరి హత్య జరిగిందని గ్రామస్థులు ఆరోపించారు.


సంఘటనా స్థలం వద్ద గుమిగూడిన గ్రామస్థులు యాదగిరి (ఫైల్)

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట ఏసీపీ రమేశ్‌కుమార్ హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

మూడు నెలల క్రితమే జైలు నుంచి విడుదలైన నాగరాజు

వండ్లకొండ నాగరాజు మూడు నెలల క్రితమే జైలు నుంచి విడుదలయ్యాడు. 2019లో అదే గ్రామానికి చెందిన పల్లె నర్సింహులు ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ సంఘటనలో మూడు సంవత్సరాలు శిక్ష పడగా రెండు సంవత్సరాలు శిక్ష పూర్తి కాగ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడంతో ఆగస్టు 15న జైలు నుంచి విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చిన నాగరాజు గ్రామంలో కర్రలు పట్టుకొని తిరిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. మూడు రోజుల క్రితం బైక్‌పై వెళ్తున్న ముగ్గిరిని అడ్డుకునే ప్రయత్నం చేయగా అతని బారి నుంచి తప్పించుకున్నారు. నాగరాజు వేధింపులు తట్టుకోలేక పదేళ్ల క్రితం ఆయన భార్య ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. అతని సోదరుడు సిద్దులు కూడా అతని ప్రవర్తనతో గ్రామం విడిచి వెళ్లిపోయాడు.

చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతు

దామరచర్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చేపలు పట్టడానికి చెరువులో వెళ్లి వ్యక్తి గల్లంతయ్యాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా దామచర్ల మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జింకల తిరుపతయ్య(60) చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి వల విసురుతున్న క్రమంలో నీటిలో పడిపోయాడు. తిరుపతయ్య ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చెరువు వద్ద వెతకగా ఒడ్డులో తిరుపతయ్య చెప్పులు, కర్ర అక్కడే ఉండడంతో చెరువులో పడిపోయాడనే అనుమానంతో కొందరు చెరువులోకి దిగి గాలించినా ఆచూకీ లభించలేదు. వజీరాబాద్ మేజర్ ఉధృతంగా రావడంతో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది. విషయం తెలుసుకున్న వాడపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. సాగర్ నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ జనార్ధన్ తెలిపారు. భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

జాతీయ సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థి ప్రదర్శన ఎంపిక

చింతపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థి ఆజయ్ రూపొందించిన 'పాస్కల్ ప్లాట్ఫామ్' అనే ఇన్ బస్ జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైంది. విద్యాశాఖ గుర్తించి ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హర్యానా రాష్ట్రం పంచకులా జిల్లాలో డిసెంబరు 16 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే 51వ జాతీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. విద్యార్థి అజయ్‌కు అధ్యాపకురాలు శ్రీవిద్య (సైన్స్ టీచర్) గైడ్‌గా వ్యవహరించారు. టీచర్‌తో పాటు విద్యార్థిని శనివారం పాఠశాల అధ్యాపకబృందం సభ్యులు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి వేలి సుధీర్‌కుమార్, ఎండి.అన్వర్, శివలీల, సౌజన్య, నరసింహ, దైవ కుమారి, శ్రీవాణి, రుక్మిణీ, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

గుర్రంపోడు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కృష్ణయ్య(40) మతిస్థిమితం లేకుండా గ్రామాల్లో తిరుగుతుంటాడు. అతని అన్న బుచ్చయ్య దగ్గర ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం కొండాపురం గ్రామంలో రోడ్డుపై తిరుగుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. కృష్ణయ్యకు వివాహం కాలేదు. కృష్ణయ్య సోదరుడు బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు.

శుభకార్యానికి వస్తూ..

భువనగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): శుభకార్యానికి వస్తూ ట్రాక్టర్ ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతిచెందాడు. ఈ సంఘటన భువనగిరి మండలం నమాత్‌పల్లి పరిధిలోని జిట్టోళ్ల బావిగూడెం వద్ద శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం జూలేరుగూడేనికి చెందిన అబ్బల్(30) భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలోని తన సమీప బంధువు ఇంట్లో ఆదివారం ఉదయం జరుగుతున్న శుభకార్యానికి మోటారు సైకిల్‌పై ఒక్కడే వస్తున్నాడు. మార్గమధ్యలోని మండల పరిధిలోని జిట్టోళ్లబావిగూడెం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వి. సంతోష్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జిల్లాకేంద్ర ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఇంటి వద్ద కూర్చొని ఉండగా..

శాలిగౌరారం, (ఆంధ్రజ్యోతి): తన ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలిని బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ సంఘటన శనివారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మడలం వల్లాల గ్రామంలో జరిగింది. ఎస్ఐ డి.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన కోయగూరి కోటమ్మ (70)నకిరేకల్- గురజాల ప్రధాన రోడ్డులో శుక్రవారం సాయంత్రం తన ఇంటి ముందు కూర్చుంది. నకిరేకల్‌కు చెందిన వంటెపాక సాయి బైక్‌పై శాలిగౌరారం వెళ్తుండగా రోడ్డు పక్కన కూర్చొని ఉన్న కోటమ్మను ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన కోటమ్మను నల్లగొండలోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్సపొందుతూ శనివారం మృతిచెందింది. కోటమ్మ మనుమడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కోటమ్మ (ఫైల్)

మానసికస్థితి సరిగాలేక ఆత్మహత్య

నిడమనూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మానసికస్థితి సరిగ్గా లేని వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యలవర్తి వీరభద్రరావు అనే రైతు వద్ద పని చేస్తున్న పోలేని నాగయ్య అనే పాలేరు శనివారం ఉదయం గడ్డి కట్టలు తెచ్చేందుకు వీరభద్రరావుకు చెందిన వ్యవసాయ భావి వద్దకు వెళ్లాడు. బావిలో ఓ మృతదేహం తేలియాడుతూ కన్పించడంతో యజమానికి చెప్పాడు. బావిలో మృతదేహం ఉందని నాగయ్య పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు బావి వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి, మృతుడి గురించి ఆరా తీశారు. మృతుడు నిడమనూరు మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన సైదులు(45)గా గుర్తించారు. మృతుడి మానసికస్థితి కొంతకాలంగా సరిగ్గా లేనట్లు భావిస్తున్నారు. మృతుడి భార్య కొంత కాలం క్రితం మరణించగా, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మానసికస్థితి సరిగ్గా లేకపోవడంతో బంకాపురం గ్రామంలోని బావిలో దూకి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. మూడు నాలుగు రోజులు బావిలో ఉండడంతో మృతదేహం పట్టలేనంతగా ఉబ్బిపోయింది. సైదులు కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

కూ...చుక్‌చుక్

(5వ పేజీ తరువాయి)

గంటకు 110-130 కిలోమీటరు మాత్రమే కాగా ప్రస్తుతం సూర్యాపేట మీదుగా వెళ్లే రైలుమార్గంలో గంటకు 220 కిలోమీటరు వేగంతో ప్రయాణం ఉండనుంది. దీంతో ఇప్పటికే నడుస్తున్న రైలుమార్గాల్లో 12 గంటల సమయం పడుతుండగా నూతన మార్గంలో కేవలం నాలుగు గంటల్లోనే చేరుకోవచ్చు. దీంతో ప్రయాణం సులభతరం కానుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి హైస్పీడ్ కారిడార్ ఇదే కావడం గమనార్హం.

సెమీహైస్పీడ్ కారిడార్ ప్రతిపాదిత మార్గం

నాలుగు గంటల్లో శంషాబాద్ నుంచి విశాఖపట్నం చేరుకునేలా సెమీ హైస్పీడ్ కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్గం శంషాబాద్ నుంచి నల్లగొండ జిల్లా గట్టుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్ నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రం మీదుగా కోదాడను కలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట, విజయవాడ మీదుగా విశాఖపట్నం చేరనుంది.

తీరనున్న 'పేట' ప్రజల కల

తమ ప్రాంతం మీదుగా రైలు ప్రయాణం ఉండాలన్న సూర్యాపేట ప్రజల ఎదురుచూపులకు తెరపడనుంది. సూర్యాపేట మీదుగా రెండు రూట్లలో సర్వే చేపడుతున్నారు. ముఖ్యంగా గతంలో ఎంపీగా పనిచేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు రైల్వేలైన్ కోసం వినతిపత్రాలు అందజేయడంతో పాటు రైల్వే శాఖ మంత్రి అశ్విన్‌ని కలిసి వివరించారు. అదేవిధంగా గతంలో మాజీమంత్రి జగదీష్‌రెడ్డి పలు మార్లు కేంద్రానికి వినతిపత్రాలు అందజేశారు.

మరోమార్గం

విశాఖపట్నం నుంచి విజయవాడ, జగ్గయ్యపేట, సూర్యాపేట, నల్లగొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల మీదుగా కర్నూల్ వరకు రైల్వేమార్గం ఏర్పాటుకు సర్వే పూర్తయ్యింది. ఈపూర్తి రైల్వే కారిడార్‌కు రూ.2వేల కోట్ల వరకు బడ్జెట్‌కు ఆమోదం తెలపాల్సి ఉంది.

సూర్యాపేట ప్రజలకు ఎంతో మేలు

ప్రతిపాదనల్లో ఉన్న రెండు మార్గాలతో సూర్యాపేట ప్రజలకు ఎంతో మేలు జరగనుంది. ముఖ్యంగా సూర్యాపేట ప్రజలు నిత్యం విజయవాడకు దర్శనాలకు, వ్యాపారం నిమిత్తం వెళ్తుంటారు. అంతేకాకుండా రైతులకు కొంతమేలు జరిగే అవకాశం ఉంది. రైతులకు సంబంధించిన ట్రాక్టర్ స్పేర్‌పార్ట్స్ కోసం నిత్యం విజయవాడకు వెళ్తుంటారు. ఇక్కడి నుంచి నిత్యం విజయవాడకు రాకపోకలు ఉండటంతో ప్రైవేట్ బస్సులు 10 వరకు నడుస్తుంటాయి. త్వరలో రైల్‌మార్గం వస్తే వీరి కష్టాలు తీరనున్నాయి. ముఖ్యంగా సూర్యాపేట ప్రజలు రైలు మార్గంలో వెళ్లాలంటే సుమారు 35 కిలోమీటర్లకు పైగా దూరం ఉండే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వేస్టేషన్, 46 కిలోమీటర్ల దూరంలో ఉండే నల్లగొండ రైల్వేస్టేషన్‌కు, 62 కిలోమీటర్ల దూరం ఉండే ఖమ్మం రైల్వేస్టేషన్లను ఆశ్రయిస్తుంటారు. రైల్వేలైన్ ఏర్పాటుతో ఆ కష్టాలు తీరనున్నాయి. సూర్యాపేట జిల్లా ప్రజలు మహబూబ్‌నగర్ ప్రాంతానికి వెళ్లాలంటే హైదరాబాద్‌కు వెళ్లి వెళ్లాల్సి వస్తోంది. విశాఖపట్నం నుంచి కర్నూల్ మార్గం వయా సూర్యాపేటకు మీదుగా రైల్వేమార్గంతో చుట్టూ తిరిగే వెళ్లే కష్టాలకు చెక్‌పడనుంది.

గతంలోనూ..

గతంలో సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైల్ ప్రతిపాదన ఉన్నా, కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు సెమీహైస్పీడ్ కారిడార్ కూడా సర్వేతో నిలిచిపోవద్దని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా గతంలో డోర్నకల్ నుంచి గద్వాల వరకు కొత్త రైల్వేలైన్‌కు(ఎఫ్ఎల్ఎస్) సర్వేను గతంలో చేయగా రైల్వేబోర్డు గతంలోనే ఆమోదం తెలిపింది. దీనికి కోసం నిధులు సైతం మంజూరు చేశారు. అయినప్పటికీ ఆచరణలోకి రాలేదు. ఈసారి ప్రతిపాదనల్లోని రైలుమార్గాలు కార్యరూపం దాల్చలని కోరుతున్నారు.

విద్యార్థులకు ఎంతో మేలు

రైల్వే సౌకర్యంతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. చదువుల కోసం విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్తున్నారు. రైల్వేమార్గం వస్తే నిత్యం వచ్చిపోతారు. ప్రయాణానికి సమయం సైతం వృథా కాకుండా ఉంటుంది.

నిద్ర సంపత్‌నాయుడు, విద్యార్థి సంఘ నాయకుడు.

ఎంతో ఉపయోగకరం



సూర్యాపేటకు రైలుమార్గం వస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం మోటార్లకు, ట్రాక్టర్లకు సంబంధించిన వస్తువులను విజయవాడ నుంచి తీసుకురావడానికి వెళ్తున్నాం. బస్సు ప్రయాణంతో ఎక్కువ సమయం పడుతుంది. రైలుమార్గంలో తక్కువ సమయంలో వెళ్ళి వస్తాం.

● భానుచందర్, మెకానిక్

జాగ్రత్తలతోనే చోరీల నియంత్రణ

● భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ కె.సురేష్‌కుమార్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: భువనగిరి పట్టణంలో కొంత కాలంగా చోరీలు పెరిగాయి.

ఇన్‌స్పెక్టర్: కొన్ని రోజుల క్రితం వరుసగా ఇళ్లలో చోరీలు, బైక్ దొంగతనాలు జరిగాయి. పోలీస్ శాఖ చేపట్టిన చర్యలతో చోరీలను నియంత్రించగలిగాం. ఈ ఏడాదిలో జరిగిన చోరీల్లో మెజార్టీ కేసులను ఛేదించాం.

ఆంధ్రజ్యోతి: చోరీల నియంత్రణకు చర్యలు ఏమిటి?

ఇన్‌స్పెక్టర్: పట్టణ వ్యాప్తంగా నిఘా, పెట్రోలింగ్ పెంచాం. పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను వినియోగం. వలస కార్మికులు, వారి మెద్రీల వివరాలను నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

ఇన్‌స్పెక్టర్: ఐయటకు వెళ్లే ముందు ఇంటికి విధిగా తాళంవేయాలి. ఒక రోజుకు పైబడి ఇంటికి తాళం వేసి వెళ్లేవారు ఇంటిలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచరాదు. ఊరికి వెళ్తున్నట్లు ఇంటి పైపు చూడండి అని పోలీసులకు, బంధుమిత్రులకు సమాచారం ఇవ్వాలి. బయలు ఇంటి లోప లే పార్కింగ్ చేసుకొని తాళం వేయాలి.

ఆంధ్రజ్యోతి: చోరీలు జరిగితే.?

ఇన్‌స్పెక్టర్: చోరీలు జరిగినట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నిందితుల వేలిముద్రలు, ఇతర ఆధారాలు చెదిరిపోకుండా యజమానితో సహా ఎవరూ చోరీ జరిగిన ఇంటిలోకి వెళ్లరాదు. పిర్యాదులో వాస్తవాలనే పేర్కొనాలి. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఇవ్వాలి. పోలీసులు గోప్యత పాటిస్తారు.

-భువనగిరి టౌన్

కలెక్టరేట్‌లో క్యాంటీన్



కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో 'మన ఉత్పత్తులు- మన గౌరవం' పేరుతో భవనంలో ఈ క్యాంటీన్‌ను అందు బాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే ఆ భవనాన్ని అధికారులు సుందరంగా తీర్చిద్దారు.

- (ఆంధ్రజ్యోతి, భువనగిరి అర్బన్)

ఇందిరా మహిళా శక్తి భవనం పేరుతో ఏర్పాటు

భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దిన అధికారులు

కలెక్టరేట్‌లోని'మన ఉత్పత్తులు- మనగౌరవం' పేరుతో భవనంలో చేనేత వస్త్రాలు, కూరగాయలు, చిరుతిళ్లు, జానపద విక్రయించేవారు. అయితే వాటికి ఆదరణ లేకపోవడంతో కొద్ది రోజులకు మూత పడింది. దాంతో భవనం నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో ఆ భవనంలో కొత్త ఇందిరా మహిళా శక్తి భవనం పేరుతో క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నారు. భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామానికి చెందిన మహిళా సమాఖ్య సభ్యులు ఆధ్వర్యంలో క్యాంటీన్ నిర్వహించనున్నారు. దాంతో పాత భవనానికే పేరు మార్పిడి చేసి కొత్త భవనంగా సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సభ్యులు క్యాంటీన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రూ. 20 లక్షలతో నిర్మించిన భవనాన్ని గత ప్రభుత్వ హయాంలో 2023 ఏప్రిల్ 12న ప్రారంభించారు. 2023 జూన్ మాసంలో తెలంగాణ ప్రభావం లేక కాలక్రమేణా చిరువ్యాపారాలు తగ్గుముఖం పట్టి తాళం వేసే పరిస్థితికి వచ్చింది. అప్పట్లో భవనం నిరుపయోగంగా ఉందని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. భోజనశాల ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు అధికారులు ఇది వరకే వెల్లడించారు. తిరిగి ఈ భవనం క్యాంటీన్‌గా అందుబాటులోకి రానుంది. కాగ, కలెక్టరేట్ ఆవరణలోకి తలుపులు చిగించడంతో వ్యాపారం అంతగా లేనందున ప్రస్తుతం రోడ్డు వైపు తలుపులు ఏర్పాటు చేస్తే కొంత వ్యాపారం పుంజుకోవచ్చునెల్లి జీవనశైలీ ప్రతిబింబించే విధంగా భవనం లోపల ఆకర్షణీయంగా వాల్ పేయి టింగ్, రైటింగ్ చేసిన పట్టికె వ్యాపారాలు మాత్రం సాగ లేదు. వారం లోపు క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు డీఆర్డీవో తెలిపారు.

టీడీపీకి పూర్వ వైభవం రావడం తథ్యం



చౌటుప్పల్‌లో మహిళకు సభ్యత్వాన్ని అందజేస్తున్న బడుగు లక్ష్మయ్య

చౌటుప్పల్ టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం రావడం తథ్యమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడుగు లక్ష్మయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సుంకరి జంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, తెలుగు రైతు మండల అధ్యక్షుడు ముత్యాల పాపిరెడ్డి, నాయకులు నల్ల పర్వతాలు, తడక కోటేశ్వర్, రాజు, ఎం. అశోక్, గోవింద చారి, గోశిక పాండు పాల్గొన్నారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. సమస్యలను టీటీడీ బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డికి వివరిస్తామని లక్ష్మయ్య తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్ రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొయ్యలగూడెంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయంత్, పంచాయతీ కార్యదర్శి జలేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య, యాదయ్య, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలి

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో కాలుష్య రహిత, పర్యావరణ హిత క్యారీబ్యాగ్స్ రమణి ఇండస్ట్రీస్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్‌తో భూమి, నీరు, గాలి కాలుష్యంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి మేలు చేసే క్యారీబ్యాగ్స్ ఉత్పత్తి పరిశ్రమను ప్రారంభించడం అభినందనీయమన్నారు. కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరు పర్యావరణ హితం కోసం పని చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్‌ను నిషేధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిలాంటి భూమాతను కాపాడుకోవాలన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ పిల్లలకు ఆస్తులు కంటే మంచి ఆరోగ్యం అందించాలని ప్లాస్టిక్ భూమిలోకరగాలంటే 200 సంవత్సరాలు పడుతుందన్నారు. యువత ప్లాస్టిక్, గుట్కా, గంజాయికి వ్యతిరేకంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సుధీర్‌రెడ్డి, పరిశ్రమ ఎండీ రమణి ప్రసాద్, శాస్త్రవేత్త వీరబ్రహ్మం పాల్గొన్నారు.

పాదిశాల భవన సముదాయం పరిశీలన

చౌటుప్పల్ పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఎలిమినేటి మాధవ రెడ్డి పాదిశాల భవన సముదాయాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. పాదిశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పెచ్చులు ఊడి పడుతున్నాయని, దీంతో కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మునిసిపల్ కౌన్సిలర్ ఎండీబాబాషరీఫ్, పాదిశాల చైర్మన్ ఎంఏకరీం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీతో పాటు ఇతర వర్గాలకు చెందిన ప్రజలు సైతం పాదిశాలలో కార్యక్రమాలను నిర్వహించుకుంటారని తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని తొలగించి ఆధునిక సౌకర్యాలతో అదే స్థలంలో కొత్త భవన సముదాయాన్ని నిర్మించాలని వారు కోరారు. కాగా, పాదిశాల విషయాన్ని సంబంధిత శాఖ అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్ హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ చిట్యాల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ ఇంచార్జి మొగుదాల రమేష్, ఆర్ఐ కె.సుధాకర్‌రావు పాల్గొన్నారు.



పరిశ్రమను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ

అనంతరం చౌటుప్పల్ పట్టణంలో శనివారం నిర్వహించిన కాటమయ్య బోనాల ఉత్సవాల సందర్భంగా కంఠమహేశ్వర స్వామి ఆలయంలో రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

● కాంగ్రెస్ సేవాదళ్ చౌటుప్పల్ పట్టణ నూతన అధ్యక్షుడు బొబ్బిళ్ల రాజేందర్ కు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని రాజేందర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

సమాచారం

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): భువనగిరి మునిసిపల్ పరిధిలో రూ. 1.60 కోట్ల వ్యయంతో పట్టణంలోని పలుప్రాంతాల్లో చేపట్టిన 16 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. కౌన్సిలర్లు, ప్రజలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.రామాంజులరెడ్డి కోరారు.

మత్స్యగిరి హుండీ ఆదాయం రూ.15.53లక్షలు

వలిగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం హుండీని శనివారం లెక్కించారు. 4 నెలల 20 రోజులకు గాను రూ.15,53,621 ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో భువనగిరి డివిజన్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, ఆలయ ఈవో మోహన్‌బాబు, దేవాలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు బండి రవి, జగన్మోహన్‌రెడ్డి, కరుణాకర్, కెనరా బ్యాంక్ మేనేజర్ సురేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప పూజలు ప్రారంభం



హోమంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): భువనగిరి పట్టణం శబరి నగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మండల మహోత్సవ పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. 40రోజులపాటు కొనసాగనున్న మహోత్సవంలో తొలిరోజు గణపతిహోమం, ధ్వజారోహణం, గోపూజ, మహా సుదర్శనహోమం, పడిపూజ భక్తుల అయ్యప్ప శరణుఘోషతో ఆలయ పరిసరాలు దద్దరిల్లాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అయిత రాములు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, అధ్యక్ష కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు, డిడ్డి సత్యం, కోశాధికారి మినిరాల్ శ్యామ్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చికటిమల్ల రాములు, ఉపాధ్యక్షులు ఆయిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: తహసీల్దార్

రామన్నపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐకేపీ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని తహసీల్దార్ లాల్‌బహదూర్ అన్నారు. శనివారం మండలంలోని ముచ్యాల ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 27 లారీలు ధాన్యాన్ని మిల్లులకు పంపామని, లారీ ధాన్యం లోడ్ అవుతుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను సూచించారు. తాగునీరు, టెంటు, తేమ శాతం కొలిచే యంత్రాలు గన్నీ బ్యాగ్స్ టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించాలని, అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలి

● గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య

మోత్కూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అన్నారు. శనివారం మోత్కూరులోని సంఘం మండల రెండో మహాసభ బీసు సత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గీత పనివారల సంఘాన్ని, ధర్మం భిక్షం స్థాపించి, గీత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. గీసే వారికి చెట్టు అని, గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా కోసం లక్షలాది మంది గీత కార్మికులను సమీకరించి పోరాటం నిర్వహించారని కొనియాడారు. గీత కార్మికుల పెన్షన్ రూ.2వేల నుంచి 5వేల వరకు పెం చాలని ప్రస్తుతం ఉన్న రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నికైనట్టుగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాస్, మండల కార్యదర్శిగా ఎద్ద నరేష్, పట్టణ అధ్యక్షుడిగా బీసు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శిగా బోయిన వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పల్మారం మల్లేష్, నాయకులు మొరిగాల రాజయ్య మల్లేబోయిన ఉపేందర్ ఉన్నారు.

ప్రజల కోసం డీఎస్పీ ధర్మయుద్ధం

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు తదితర సౌకర్యాల కోసం ధర్మ సమాజ్‌పార్టీ ప్రత్యేకంగా ధర్మయుద్ధం చేస్తోందని పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట నిరసన తెలపనున్నట్లు తెలిపారు. నాయకులు అశోక్‌దేవ్, శ్రీకాంత్, శివ, నర్సింగ్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం భువనగిరిలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తదితర అసంపూర్తిగా పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ మేరకు 18న కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపనున్నట్లు చెప్పారు. డిసెంబరు 15,16,17 తేదీలలో చౌటుప్పల్‌లో పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలోపు నిర్వహించే ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో ప్రజలు ఆదరించి విరాళాలు అందజేయాలన్నారు. సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బందెల ఎల్లయ్య, బర్ల వెంకటేష్, కల్లూరి నాగమణి, చింతల శివ, బాలకృష్ణ, రాహుల్, నవీన్ పాల్గొన్నారు.

జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

వలిగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన వంతరి రాజు తండ్రి ఈనెల 12న పేదలకు సరఫరా చేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తన డైరీమిల్లులో నిల్వ చేస్తూ రవాణాకు సిద్ధం చేయగా పోలీసులు పట్టివేశారు. 239.50 క్వింటాళ్ల బియ్యం పట్టుకుని రాజుపై కేసు నమోదు చేశారు. శనివారం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపారు.

విద్యార్థుల ముందస్తు అరెస్టు

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐఐటీ బాసరలో జరిగిన విద్యార్థిని ఆత్మహత్యపై నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ మేరకు భూదాన్‌పోచంపల్లి పోలీసులు శనివారం ఉదయం ఏబీవీపీ నాయకుల అభిరాం, సంపత్, శివలను ముందస్తుగా అరెస్టు చేశారు.

దినపత్రికలతో ప్రజా చైతన్యం

భువనగిరి టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): దినపత్రికలతోనే ప్రజాచైతన్యం సాధ్యమవుతున్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్ అన్నారు. శనివారం భువనగిరిలో టీయూడబ్ల్యూ (ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు మరికంటి మల్లేశం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు గడసంద నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాముల లక్ష్మీనారాయణ, కుందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : అవినీతికి పాల్పడిన జూలూరు పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగంయాదవ్ గతంలో నస్సెంట్ ఆయన ఇంకా పదవిలో కొనసాగుతున్నాడని, అతనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన భూదాన్‌పోచంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లో పీఏసీఎస్ జూలూరులో జరిగిన అవినీతి విషయంలో ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేసినప్పటికీ ఆయన కోర్టు నుంచి స్టే తెచ్చుకుని ఇంకా పదవిలో కొనసాగుతున్నాడని ఆరోపించారు. అయితే వైస్‌చైర్మన్‌గా ముకుమ్మడిగా రాజీనామా చేసినా ఇప్పటి వరకు నెలైన కేసు లేకున్నా చైర్మన్, సీఈవో ఇష్టానుసారంగా ఎలాంటి తీర్మానాలు లేకుండా పనులు ఎలా చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు, జిల్లా నీలీ సప్లై అధికారులకు కలిసి వినతి పత్రాలను అందించామని తెలిపారు. అతనిపై ప్రభుత్వాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు మాజీ డైరెక్టర్లు గట్టు రాంరెడ్డి, పాటి బుచ్చిరెడ్డి, బొబ్బల బాలకృష్ణారెడ్డి, బారతమ్మ, జంగారెడ్డి పాల్గొన్నారు.

సిరిపురంలో ఆధ్యాత్మిక బోధనలు

రామన్నపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండలంలోని సిరిపురం గ్రామంలోని భ్రమరాంబికసమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధించారు. టీటీడీ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు మానం శ్రీనివాస్ భక్తులకు కార్తీకమాసం విశిష్టతను పూజ విధానాన్ని వివరించారు. ఈ నెల 17వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ ధర్మకర్త ఎండ్ల నాగమణి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు, ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. టీటీడీ ఆర్గనైజర్ సేవానాయక్ పాల్గొన్నారు.

19న గొర్రెలు, మేకల పెంపకందారుల చైతన్య సదస్సు

వలిగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈనెల 19న తేదీన నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల చైతన్య సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభుత్వాలు వృత్తిదారుల అంతరిస్తున్న విధా నాలు ఎద్దగట్టారు. నాయకులు చంద్రమౌళి, శ్రీశైలం, నర్సింహ పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎంను విజయవంతం చేయాలి

రామన్నపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం కోసం జరిగే ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం మండల కార్యాలయంలో శనివారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను వెలికితీసి ప్రజలను చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ల నరసింహచారి, అంజయ్య, అందాలు, ఎండీ రఫీక్, నాగటి ఉపేందర్, సైదులు, సోమలు, బాలరాజు, మేడి గణేష్, శ్రీనివాస్, ఆనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

రాజాపేట నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభను శనివారం నిర్వహించారు. మండలంలోని 23 గ్రామాల్లో చేపట్టిన రూ. 3.24కోట్ల నిధులతో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించారు. జడ్పీ సీఈవో శోభారాణి, అడిషనల్ డీఆర్‌డీవో సురేష్, ఏపీఓ ఉపేందర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ ఎస్టేయం దత్తు, ఎస్ఆర్‌పీ రమేష్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

తుర్కపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకుంటూ విద్యార్థుల జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రముఖ కవి, నటుడు అక్కిరాజు సుందర రామకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జీవన విలువలు విద్యలో బాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ మీర్‌పేట హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువు-తల్లిదండ్రులు-విద్య ప్రాధాన్యంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, సహజ కవి మెరుగు వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్, లైన్స్ క్లబ్ మీర్‌పేట అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సభ్యులు నారాయణరావు, వీరభద్రరావు, గుడిగంటల రాములు, ఉపాధ్యాయులు ఉపేందర్‌రావు, శ్రీనివాసాచారి, బిక్షమయ్య, నరేష్‌కుమార్, మధుకర్, విష్ణు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అడ్డగూడూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇండ స్ట్రియల్ ఫీడర్ ద్వారా 11కేవీ ఫీడర్ లైన్ మరమ్మతు పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గం టల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి ఉమ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

మూసీ ప్రక్షాళనతో అన్ని వర్గాలకు న్యాయం

● మూసీని రాజకీయం చేయొద్దు

● ఒకరోజు కాదు..మూడు నెలలు బస చేసి చెప్పండి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి (కలెక్టరేట్), నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మూసీపై బీజేపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని మూసీపై రాజకీయాలు చేయొద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మూసీ వద్ద ఒక రోజు బస చేయడం కాదని మూడు నెలలు బస చేసి సంతోషంగా ఉండి పునరుజ్జీవం అవసరం లేదని చెప్పాలని హితవు పలికారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీపై ప్రస్తుతం సవాళ్లు, ప్రతిసవాళ్లు అవసరంలేదని, ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు హైదరాబాద్‌లోని మూసీ బాధితుల అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమన్నారు. అది మూసీ ప్రక్షాళనతోనే సాధ్యమని, ఆదిశలో కాంగ్రెస్ పార్టీ చేసి చూపిస్తుందని అన్నారు. మూసీ వద్ద బస చేయడం కాకుండా కేంద్ర మంత్రిగా ప్రధాని మోదీ వద్ద బస చేసి, మూసీ కాలుష్యంపై, ప్రజలోగ్యంపై వివరించాలన్నారు. సబర్మతి ప్రక్షాళనలాగా మూసీ నదికి నిధులు తేవాలంటేనే చూడాలన్నారు. మూసీ కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయినా వర్గా లేదనే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మూసీ పరివాహక ప్రజలకు పునరావాసం కల్పించి పునర్వనం చేస్తామన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కిషన్ రెడ్డి ఢిల్లీకి తీసుకెళ్లి బీజేపీ పెద్దలకు ములాకత్ చేయడం గలిపేస్తుందని, డీలిమిటేషన్‌లో బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం

వలిగొండ: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కంచెనపల్లి నుంచి ఎర్రంబెల్లి వరకు ఐదు కిలోమీటర్లు రూ.3.36కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించబోయే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కేర్చిపల్లి నుంచి మొగిలిపాక వరకు 2.2 కిలోమీటర్లకు రూ.1.88కోట్లతో, వలిగొండ, తొర్రూరు రోడ్డు నుంచి ముద్దాపురం 2.8 కిలోమీటర్లకు 2.35కోట్లతో, వలిగొండ, తొర్రూరు రోడ్డు నుంచి లోతుకుంట ప్రభుత్వ పాఠశాల వరకు 1.8 కిలోమీటర్లకు రూ.1.62కోట్లతో నూతన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణపనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ చైర్మన్ భీమానాయక్, మత్స్యగిరి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్‌రాజు, బిట్టిరి జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు కుంభం విద్యాసాగర్‌రెడ్డి, బాలోస్కార్‌సింహ, వాకిటి అనంతరెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● వలిగొండ గ్రామాభివృద్ధికి స్వర్గీయ కుంభం రమణారెడ్డి సేవలు మరువలేనివని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రమణారెడ్డి 20వ వర్ధంతిని ఆయన కుటుంబసభ్యులు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమణారెడ్డి కుమారులు కుంభం విద్యాసాగర్‌రెడ్డి, కుంభం వెంకటపాపిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, మత్స్యగిరి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్‌రాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు సూరేష్, బత్తిని లింగయ్య, రవి, పాండు, తుమ్మల శ్రీనివాస్, సురేందర్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.



గోకారంలో మహిళా భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

దివీస్ సేవలు ప్రశంసనీయం

గ్రామాభివృద్ధికి దివీస్ సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గోకారం గ్రామంలో దివీస్ లేబొరేటరీ లిమిటెడ్ సౌజన్యంతో రూ.19,76000 వ్యయంతో నిర్మించ తలపెట్టిన మహిళా భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో దివీస్‌సంస్థ ఎప్పుడూ ముందున్నారని, సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. దివీస్ సంస్థ సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ జగన్నాధరావు మాజీ ఎంపీపీ నూతి రమేష్‌రాజు, నాయకులు కుంభం విద్యాసాగర్‌రెడ్డి, గుండు దానయ్య, ఏపీఎం జానీ, దివీస్ ప్రతినిధులు గోపి, సాయికృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు గ్రామప్రజలు పాల్గొన్నారు.